16వ గాయత్రి మండల సమాఖ్య సమావేశం

నూతన అధ్యక్షురాలిగా బస్వ భవానీ

సమావేశంలో డీఆర్‌డీవో ఏపీడీ జయశ్రీ

కురవి, జూలై 25 : మండల కేంద్రంలోని ఓం ఫంక్షన్ హాల్‌లో గురువారం గాయత్రి మండల సమాఖ్య 16వ సర్వ సభ్య సమావేశం అధ్యక్షురాలు అలేఖ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డీఆర్‌డీవో ఏపీడీ జయశ్రీ మహిళా శక్తి కార్యక్రమాల గురించి వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సర ఆర్థిక లెక్కలను సభ్యులకు వినిపించగా, ఆమోదం తెలిపారు. అనంతరం నూతన పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షురాలిగా బస్వ భవాని(గుండ్రాతిమడుగు), కార్యదర్శిగా బయ్య స్వాతి(కందికొండ), కోశాధికారిగా ఎల్లావుల రేణుక(తాళ్ల సంకీస), ఉపాధ్యక్షురాలిగా లక్ష్మీ(బలపాల), సహాయ కార్యదర్శిగా నవ్య(నేరడ)ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో డీపీఎం నళినీనారాయణ, రాజు, ఏపీఎం సత్యనారాయణ, శ్రీనివాస్, ఎంపీడీవో వీరాబాబు, తహసీల్దార్ సురేశ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఐజేయూ మండల కార్యవర్గం ఎన్నిక

గుర్రపు ఏకాంబ్రం, మంగీలాల్

గూడూరు, జూలై 25 : తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) సంఘం మండల కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక ఆర్యవైశ్య ఫంక్షన్ హాల్‌లో సమావేశంలో జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికచేశారు. మండల అధ్యక్షుడిగా గుర్రపు ఏకాంబ్రం, ప్రధాన కార్యదర్శిగా భూక్యా మంగీలాల్, కోశాధికారిగా కుందూరి కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కన్న వెంకటేశ్వర్లు, బీరవెల్లి శ్రీధర్, బోడ రాజు, సహాయ కార్యదర్శులుగా ఈసం సురేశ్, దేసు నరేశ్, ఎస్‌కే యాకూబ్‌అలీ, కార్యవర్గ సభ్యులుగా వెంకటేశ్, యాదగిరి, నర్సింహా, రవీందర్, అజయ్‌కుమార్, నవనీత్‌కుమార్, వీరస్వామి, రాకేశ్, జిల్లా ఉపాధ్యక్షుడిగా కోరె పాపయ్యను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బాధ్యులు గాడిపల్లి శ్రీహరి, గంధసిరి రవి, సహదేవ్, సురేశ్, సల్మాన్, ముక్తవరం సత్యనారాయణ, బీరవెల్లి మహేశ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మల్యాల గ్రామ కాపురస్తులగు శ్రీ చేపూరి మధుబాబు, తండ్రి: దామోదర్, నివాసం: గ్రామము: మల్యాల, మండలం మహబూబాబాద్, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 4963/2010, తేది: 25-06-2010, సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ మండలం, మహబూబాబాద్ పరిధిలోని సర్వే నెం. 503/1/A, విస్తీర్ణం: 287.33 చ.గ.లు సమము 240.33 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: కటకం బిక్షం గారి స్థలము, పడమర: ప్రహోజుడు రోడ్డు, ఉత్తరం: తాటిపర్తి రాజు గారి స్థలము, దక్షిణం: తండకు పోవు రోడ్డు.

తేది: 25-07-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలం, బ్రహ్మంగారితండ, కేసముద్రం(స్టే), గ్రామ కాపురస్తులగు శ్రీ గుగులోతు యుగేందర్, తండ్రి: ఇంధ్యా, నివాసం: గ్రామము: బ్రహ్మంగారితండ, కేసముద్రం(స్టే), మండలం కేసముద్రం, జిల్లా: మహబూబాబాద్ వీరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ మహబూబాబాద్ బ్రాంచీ వారిని ఋణ సదుపాయం పొందుటకు హామీగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని తమ రిజిస్టర్ గిఫ్ట్ దస్తావేజు నెం. 8563/2023, తేది: 01-07-2023, మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ వారి సమక్షములో రిజిస్టర్ కాబడిన దాని ద్వారా సంక్రమించిన ఆస్తిని హామీగా ప్రతిపాదించగా సదరు శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ వారు తమ సమ్మతిని తెలిపియున్నారు. సదరు షెడ్యూల్ ఆస్తి విషయమై గాని సదరు ఋణ సదుపాయ విషయమైగాని ఎవరికైనా ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన (3) దినములలో తగు ఆధారములతో ఈ దిగువ తెలిపిన అడ్రస్ యందు సంప్రదించగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని తలచి సదరు ఋణ సదుపాయ విషయమై పై కంపెనీ వారు తదుపరి చర్యలు గైకొందురు. గడువు తర్వాత వచ్చిన అభ్యంతరములు పరిగణలోకి తీసుకోబడవు.

షెడ్యూలు ఆస్తి: మహబూబాబాద్ జిల్లా, మండలం కేసముద్రం, కేసముద్రం స్టేషన్ గ్రామ పరిధిలోని ఇంటి నెం. 1-533/3B, R.C.C. కప్పుగల గృహ నిర్మిత విస్తీర్ణం: 150.00 చ.గ.లు సమము 125.42 చ.మీ.లు గల దానికి హద్దులు: తూర్పు: జి.యుగేందర్ గారి ప్లాట్, పడమర: జి.పి. రోడ్డు, ఉత్తరం: బి.జ్యోతి గారి గృహము, దక్షిణం: జి.యుగేందర్ గారి గృహము.

తేది: 25-07-2024,
ఇట్లు: **బి. ఆనంద్ కుమార్,** అడ్వకేట్,
మహబూబాబాద్, 506 101, Cell: 9440241819.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **WARDHANNAPET Branch.** I issue the following notice to general public. My client intends to grant loan to **GUGGULOTHU VIMALA, W/o. HUSSAIN,** Resident of H.No. 3-41, Koripalle Village, Kodakandla Mandal of Warangal Dist. by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 05 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

పురపాలక సంఘం తొర్రూరు, మండలం మరియు మండల పరిషత్తు తొర్రూరు, జిల్లా, జిల్లా పరిషత్తు మహబూబాబాద్, జిల్లా రిజిస్ట్రార్ వరంగల్, సబ్ రిజిస్ట్రారు మహబూబాబాద్ వారి అధికార పరిధిలో గల తొర్రూరు పట్టణములోని ఖాళీ స్థల సర్వే నెం. 52 మింజంలో ఖాళీ స్థల విస్తీర్ణం: 180.00 చ.గ.లు సమము 150.50 చ.మీ.లు, ఇందులో ఎలాంటి కట్టడములు నిర్మాణములు లేవు, సమీప ప్రాంతం: టీచర్స్ కాలనీ, సమీప డోర్ నెం. 16-35/2/1. హద్దులు: తూర్పు: 20 ఫీట్ల ప్రహోజుడు రోడ్డు, పడమర: 18 ఫీట్ల ప్రహోజుడు రోడ్డు, ఉత్తరం: మోరపు వెంకటయ్య గారి ఖాళీ స్థలము, దక్షిణం: భూపాల్ రెడ్డి గారి ఖాళీ స్థలము.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

Balaji Institute of Technology & Science
ISO 9001:2015 Certd. Inst. (AUTONOMOUS) Estd.: 2001
Laknepally, NARSAMPET, Warangal : **9866078590, 9866050044**
Accredited by NBA (UG: CE, EEE,ME, ECE & CSE) **& NAAC A+ grade**

SPOT ADMISSIONS
B.Tech-II Yr. LATERAL ENTRY

The Candidates who have qualified in TGECET-2024 and possessing 44.5% and above (for OC) and 39.5% and above for (BC, SC, ST) in the relevant Diploma/ B.Sc. Examination are informed to attend the Institutional spot admissions for admission in to **B.Tech II year Lateral Entry** on 30.07.2024 at 10:00 am at the institute office for the vacant seats.

Attend with all Original Certificates, 1 set of Xerox copies and necessary fees.

The spot admissions will be made as per the guidelines issued by the Convener, TGECET-2024,

Courses : **CIVIL, EEE, MEC, ECE, CSE, CSW, CSM, CSO & CSD**
College Buses and Separate Hostel for Boys & Girls with in Campus - PRINCIPAL

SUMATHI REDDY College Code | SRIW
INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA

SPOT ADMISSIONS : ECET 2024-25

Few seats are available in **II-B.Tech (Lateral Entry) CSE, CSE(AI&ML) and CSE(DS), CSE(Cyber Security) and ECE** branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on **30.07.2024 at 10:00a.m.** Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee. Admissions will be made as per the guidelines issued by the Convenor, TSECET-2024.

Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.

Date:26.07.2024 Sd/- Secretary & Correspondent

దారి ఇలా.. వెళ్లేదెలా..?

- బురదమయైన దారులతో ప్రజల అవస్థలు
- అడుగు తీసి అడుగు వేయలేనంతగా

బయ్యారం: బురద రోడ్డుపై బడికిపోతున్న వెళ్తున్న విద్యార్థులు

నర్సింహులపేట/బయ్యారం/ఇనుగుర్తి: వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు మారుమూల గ్రామాలు, తండాల్లోని మట్టి రోడ్లు బురదమయంగా మారాయి. అడుగు తీసి అడుగు వేయలేని దుస్థితి నెలకొన్నది. ఇనుగుర్తి మండలంలోని మూలస్తంభం నుంచి కోమటిపల్లికి వెళ్లే మార్గమధ్యంలోని కోక్యతండా బీటీ రోడ్డు, లాలుతండా పరిధిలోని మాసుకుంట తండాకు చెందిన రోడ్డు దుర్గంధం పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. బురదమయమైన కోక్యతండా రోడ్డుపై గురువారం తండావాసులు నాటు వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో లకావత్ సునీత, జాటోత్ జ్యోతి, సోని, సుఖునీ, సునీత, బానోత్ నరేశ్, నవీన్, వెంకన్న పాల్గొన్నారు.

ఇనుగుర్తి : రోడ్డుపై నాటువేస్తూ నిరసన తెలుపుతున్న కోక్యతండావాసులు

నర్సింహులపేట : కొమ్ములవంచలో నీసీ రోడ్డుపై బురద

న్నారు. అలాగే నర్సింహులపేట మండలం పలు గ్రామాల్లోని మట్టి రోడ్లతోపాటు సీసీ రోడ్లు కూడా అధ్వానంగా మారాయి. చిన్నపాటి వర్షాలకే సీసీ రోడ్లు దెబ్బతిని బురదమయంగా మారి ప్రజలకు చుక్కలు చూపిస్తున్నాయి. వరుసగా కురుస్తున్న వానలకు కొమ్ములవంచ గ్రామంలోని సీసీ రోడ్డు దెబ్బతినడంతో స్థానిక ప్రజలు ఇబ్బందిపడుతున్నారు.

బురద దాటితేనే బడికి..

బయ్యారం మండలం కొత్త కంబాలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు సుమారు 35మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. అయితే ప్రధాన రహదారి నుంచి పాఠశాలకు వెళ్లేందుకు సరైన దారిలేదు. మట్టి రోడ్డు కావడంతో చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నది. విద్యార్థులు ఆ మట్టి రోడ్డుపై బురదను దాటి బడికి వెళ్లేందుకు నానా అవస్థలు పడుతున్నారు.

'భూములు తీసుకోవడం మానుకోవాలి'

మహబూబాబాద్ రూరల్, జూలై 25 : వివిధ పనుల కోసం అధికారులు లంబాడాల భూములను తీసుకోవడం మానుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం హైదరాబాద్‌లో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌కు అతడి నివాసంలో బాధిత రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. మూడు రోజుల క్రితం పట్టణ శివారులోని బాబూనాయక్ తండాలో నివాసముంటున్న లంబాడాల ఇండ్లను కూల్చి వేసి, భూములను స్వాధీనం చేసుకొనే ప్రయత్నం జరిగిందన్నారు. స్పందించిన హుస్సేన్‌నాయక్ ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు. కమిషన్ నుంచి వివరణ వచ్చే వరకు భూముల జోలికి వెళ్లొద్దని సూచించినట్లు తెలిపారు. కార్యక్రమంలో బాధిత రైతులు హనుమ, హర్య, నర్సింగ్, రవి, రాజేశ్, శ్రీను, కిరణ్ పాల్గొన్నారు.

ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోకు తరలిరావాలి

గూడూరు, జూలై 25 : హైదరాబాద్‌లో ఈనెల 26న జరిగే ఫొటో ట్రేడ్ ఎక్స్‌పోకు ఫొటో, వీడియో గ్రాఫర్లు తరలిరావాలని సంఘం మండల అధ్యక్షుడు చెన్నబోయిన లక్ష్మణ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఫొటోగ్రఫీలో వస్తున్న కొత్త విధానాలను అవగాహన చేసుకునేందుకు, కొత్త పరికరాలు కొనుగోలు చేసేందుకు హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ కేబీఆర్ కన్వెన్షన్ హాల్‌లో 26, 27, 28 తేదీల్లో ఎక్స్‌పో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వెంకట్, ప్రభాకర్, బాలచందర్, లాల్‌సింగ్, స్వామి, రాజు, సతీశ్, శ్రీనివాస్, సైదులు పాల్గొన్నారు.

'హక్కులను పోరాడి సాధించుకోవాలి'

కురవి, జూలై 25 : విద్యార్థులు చదువుతోపాటు పోరాటాల్లో ముందుండాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి బీరెడ్డి సాంబశివ అన్నారు. గురువారం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో కురవి మండల కేంద్రంలో రెండు రోజుల విద్య, వైజ్ఞానిక శిక్షణ తరగతులను ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివ మాట్లాడు తూ.. విద్యార్థుల సమస్యలపై కొట్లాడే ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ మాత్రమేనన్నారు. విద్య విషయంలో కాంగ్రెస్ ఇదేరీతిలో వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్, జిల్లా కన్వీనర్ పట్ల మధు, సభ్యు లు సూర్య, జ్యోతిబసు, సింహాద్రి, రాజేశ్, రాకేశ్, మహేశ్, నవీన్ పాల్గొన్నారు.

గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడిగా జహుర్ పాషా

నెల్లికుదురు, జూలై 25 : మండల కేంద్రానికి చెందిన ఎస్‌కే జహుర్ పాషాను గ్రామీణ ఆదర్శ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు రవీంద్రాచారి తెలిపారు. మండల కేంద్రంలోని అమూల్య గార్డెన్‌లో గురువారం ఆర్ఎంపీల సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బొల్లు మురళి, కోశాధికారిగా నగేశ్, సభ్యులను ఎన్నుకున్నారు.

పీడీఎస్‌యూ మండల కమిటీ

దంతాలపల్లి, జూలై 25: పీడీఎస్‌యూ మండల నూతన కమిటీని సంఘం తొర్రూరు డివిజన్ కార్యదర్శి గొడిశాల మనోజ్ ఆధ్వర్యంలో గురువారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. మండల అధ్యక్షుడిగా బదావత్ నరేశ్, కార్యదర్శిగా కేలోత్ ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా సురేశ్, సహాయ కార్యదర్శిగా అనీల్, సభ్యులుగా అరుణ్, మహేశ్, శ్రీరామ్, స్వామి, రవి, యాకూబ్, రమేశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో వేణు, సిద్ధు, అనీల్, శ్రావణ్, రమేశ్, నవీన్ పాల్గొన్నారు.

చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

మహబూబాబాద్ రూరల్, జూలై 25 : బీజేపీ మోసపూరిత వాగ్దానాలను ప్రజల్లో ఎండగట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య అన్నారు. గురువారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో వచ్చే 9న నిర్వహించనున్న 'చలో ఢిల్లీ' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గాడిపల్లి వెంకన్న, పులి శ్రీను, ఉపేందర్, ఎలేందర్ పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

యాదమ్మ(ఫైల్)

మహబూబాబాద్ రూరల్, జూలై 25 :అనారోగ్యంతో శతాధిక వృద్ధురాలు మృతి చెందిన ఘటన మండల శివారులో గురువారం జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన ప్రకారం.. పర్వతగిరి గ్రామానికి చెందిన కంచర్ల యాదమ్మ (102) అనారోగ్యంతో గురువారం మృతి చెందినట్లు ఆమె కుమారుడు వెంకటాచారి తెలిపారు.

'దేశంలో మహిళలకు రక్షణ కరువు'

సమావేశంలో మాట్లాడుతున్న అందె మంగా

బయ్యారం, జూలై 25 : దేశంలో మహిళలకు రక్షణ కరువైందని ప్రగతి శీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగా అన్నారు. సంఘం జిల్లా ఏడో మహాసభల సందర్భంగా గురువారం మండల కేంద్రంలో ర్యాలీ, సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్ధరాత్రి ఆడవాళ్లు స్వేచ్ఛగా నడిరోడ్డు మీద నడిచినప్పుడే స్వాతంత్ర్యం వచ్చినట్లనే రోజులు పోయి.., నేడు దేశంలో పట్టపగలే తిరిగే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. జిల్లా అధ్యక్షురాలు తిరుపతిక్క మాట్లాడుతూ.. మహిళలను ఆట వస్తువులుగా చిత్రీకరిస్తున్న పాలకుల తీరులో మార్పు వచ్చేలా మహిళలు కొట్లాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సామ రజిత, బొల్లం సోమక్క, ఆల కుంట్ల దర్గక్క, మంద పద్మ అధ్యక్షతన జరిగిన సభలో పీవోడబ్ల్యూ నాయకురాళ్లు కవిత, రజిత, కనకమ్మ, ఉపేంద్ర, లక్ష్మి, సుజాత, నీరజ, సుగుణ, సమ్మక్క పాల్గొన్నారు.

'బూటకపు మాటలతో కాలం వెల్లదీస్తున్న కాంగ్రెస్'

మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు

తొర్రూరు, జూలై 25 : ఆచరణ సాధ్యం కాని వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక బూటకపు మాటలతో కాలం వెల్లదీస్తున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యలమంచిలి వెంకటేశ్వర్‌రావు ఆరోపించారు. డివిజన్ కేంద్రంలో గురువారం నిర్వహించిన తొర్రూరు రూరల్, అర్బన్ మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో పాలనను గాలికొదిలేసి తన సీటును కాపాడుకునేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని విమర్శించారు. సీజన్ ప్రారంభమై 2 నెలలు పూర్తికావొస్తున్నా ఇంతవరకు రైతుబంధు ఇవ్వకపోవడంతో రైతులు ఇబ్బందిపడుతున్నట్లు తెలిపారు. అర్బన్ అధ్యక్షుడు రవిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి, కౌన్సిలర్ కొలుపుల శంకర్, తొర్రూరు రూరల్ అధ్యక్షుడు పులేందర్, ప్రధాన కార్యదర్శి యాకన్న పాల్గొన్నారు.

స్ప్రెడ్‌షీట్‌లో అప్‌లోడ్ తప్పిదం

ముగ్గురు జీపీ కార్మికులకు అందని రూ. 3.42లక్షల వేతనం

నెల్లికుదురు, జూలై 25 : స్ప్రెడ్ షీట్‌లో సమాచార నమోదులో జరిగిన తప్పిదం కారణంగా మండలంలోని పారతమ్మగూడెం గ్రామ పంచాయతీ కార్మికులు ముగ్గురికి పెండింగ్ వేతనాలు అందలేదు. స్ప్రెడ్ షీట్ సమాచారం ఆధారంగా పంచాయతీ కార్మికులకు నెలకు రూ.9500 చొప్పున పెండింగ్ వేతనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. అయితే పార్వతమ్మగూడేనికి చెందిన ముగ్గురు మల్టీపర్పస్ వర్కర్లకు 2023 జూలై వరకు మాత్రమే నెలకు రూ.9500 చొప్పున చెల్లించారు. కానీ స్ప్రెడ్‌షీట్‌లో సమాచారం పొందుపర్చే క్రమంలో జూలై 2024 వరకు అని అప్‌లోడ్ చేశారు. దీంతో ఈ ముగ్గురు కార్మికులకు వేతనాలు మంజూరు కాలేదు. తమ తోటి వర్కర్లందరికీ వేతనాలు వచ్చి, వారికి రాకపోవడంతో గురువారం ఎంపీడీవోను సంప్రదించారు. కాగా, ఎక్కడ తప్పిదం జరిగిందో దర్యాప్తు చేస్తున్నట్లు ఎంపీడీవో బాలరాజు తెలిపారు. స్ప్రెడ్ షీట్‌లో సమాచారం అప్‌లోడ్ చేయడంలో తప్పిదం జరిగిందని, ఆ ముగ్గురు మల్టీపర్పస్ వర్కర్లకు జూలై 2023 నుంచి ఇప్పటి వరకు రావాల్సిన పెండింగ్ వేతనాలు సుమారుగా రూ.3లక్షల 42వేలు తిరిగి మంజూరు చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి రిక్వెస్ట్ లెటర్ పెట్టినట్లు ఎంపీడీవో తెలిపారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

పెద్దవంగర, జూలై 25 : విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఇన్‌చార్జి హెచ్ఎం కే సదయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్లాస్టిక్ నిషేధంపై నిర్వహించిన కల్చరల్ పోటీల్లో విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఇన్‌చార్జి హెచ్ఎం అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజయ్య, గౌరీశంకర్, ముఖేశ్, సువర్ణ, హైమా, సత్యం, రమేశ్, సారయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

మైనార్టీ స్కూల్ రోడ్డు పరిశీలన

డోర్నకల్, జూలై 25: డోర్నకల్ మైనార్టీ స్కూల్ రోడ్డు బురదమయం కావడంతో ప్రిన్సిపాల్ రిజ్వానా ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ దృష్టికి తీసుకెళ్లింది. దీంతో గురువారం మున్సిపల్ చైర్మన్ వీరన్న స్కూల్ రోడ్డును పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాదా శ్రీనివాస్, వాజీద్ పాల్గొన్నారు.

పరిశుభ్రతను పాటించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 25 : సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కృష్ణార్జునరావు సూచించారు. గురువారం పట్టణంలోని ఇందిరానగర్ సబ్‌సెంటర్ పరిధిలో తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్‌ను సందర్శించి మాట్లాడారు. హాస్టల్ గదులను శుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు వేడివేడిగా భోజనం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డెబోయిన శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య, వార్డెన్ శ్యామల పాల్గొన్నారు.

సాంకేతిక లోపంతో రుణమాఫీ జాప్యం

ఇనుగుర్తి, జూలై 25 : మండల కేంద్రంలోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో రైతు రుణమాఫీ జాప్యానికి సాంకేతిక లోపమే కారణమని బ్యాంకు మేనేజర్ రమేశ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకులో పంటరుణం తీసుకున్న రైతుల అకౌంట్‌లో 15నంబర్లు ఉంటాయని, కానీ సాంకేతిక లోపంతో 14 నంబర్లు చూపించడం వల్ల రుణమాఫీ కాలేదని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఐవోబీ పరిస్థితి ఇదేనని తెలిపారు. మండల కేంద్రంలోని ఐవోబీ బ్యాంకులో 1800 మంది రైతులు పంటరుణం తీసుకోగా రూ.లక్షలోపు రుణం తీసుకున్న వారు 450 ఉన్నారని, రూ.2.32కోట్ల మాఫీకి లిస్ట్ వచ్చిందన్నారు. ఈ నెల చివరికల్లా సమస్య పరిష్కారం అవుతుందని, ఆ వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమవుతాయని మేనేజర్ తెలిపారు.

సీనియర్ అసిస్టెంట్స్, సెక్రటరీల బదిలీ

మహబూబాబాద్ రూరల్, జూలై 25 : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్లు ఇద్దరు, పంచాయతీ సెక్రటరీలు బదిలీ అయినట్లు ఎంపీడీవో రవికుమార్ గురువారం తెలిపారు. సీనియర్ అసిస్టెంట్లు శారద, ప్రశాంతి బదిలీ కాగా, వారి స్థానంలో బయ్యారం మండలంలో విధులు నిర్వర్తిస్తున్న కృష్ణ, గూడూరులో పని చేస్తున్న ఇమామ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. వేంనూర్ గ్రామ సెక్రటరీ ఇమామ్, ముడుపుగల సెక్రటరీ హనుమంతు, అయోధ్య సెక్రటరీ శ్రీలత, అమనగల్ సెక్రటరీ ఉపేందర్, రెడ్యాల సెక్రటరీ శేఖర్ బదిలీ గాక, వారి స్థానంలో వెంకటేశ్వర్లు, రమణ, శ్రీనివాస్, విక్రమ్, వెంకట్ బాధ్యతలు స్వీకరించినట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్ రూరల్, జూలై 25 : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ అజయ్ సారథి, రేషపల్లి నవీన్ కోరారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదన్నారు. కార్మికుల పని గంటలు, హక్కుల సాధన కోసం నిర్వహించనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జానీ, కురాకుల పాల్, రవి పాల్గొన్నారు.

ప్రజలు పోరాటాలకు సిద్ధం కావాలి

కేసముద్రం, జూలై 25: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్